నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 29 జులై 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు




# అవే బ్రాండ్లు.. ధరలు..



- అప్పుడప్పుడు రెండు మూడు కొత్త ప్రీమియం బ్రాండ్లు
- జే బ్రాండ్లు అంటూ గతంలో టీడీపీ నిరసనలు
- అప్పటి బ్రాండ్లే కొనసాగింపుపై మందుబాబుల అసంతృప్తి

## పాలన మారినా మద్యం షాపుల్లో అవే బ్రాండ్లు

రకరకాల పేర్లతో ఉన్న బ్రాండ్లతోనే తమ గొంతు తడుపుకోవాల్సి వస్తుందని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గత ఐదేళ్లుగా అవే నాసిరకం మద్యం సేవించి తీవ్ర అనారోగ్యాల పాలయ్యామంటూ మందుబాబులు ఘొల్లుమంటున్నారు.. ప్రభుత్వం మారి సుమారు రెండు నెలలు కావస్తున్నా ఇంకా పాత మద్యం బ్రాండ్ల విక్రయాలే వైన్ షాపుల్లో జరుగుతున్నాయి.. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే.. నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులోకి తీసుకువస్తామని, ఎన్డీయే కూటమి హామీ ఇచ్చినా.. ఇంత వరకు నెరవేర్చకపోవడం పట్ల మద్యం బాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గుంటూరు, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ప్రధాన కారణాల్లో మద్యం కూడా ఒకటి. ఈ విషయాన్ని ఓడిన వైసీపీ ఎమ్మెల్యేలే కుండబద్దలు కొట్టి చెప్పిన సందర్భాలు ఉన్నాయి. సీన్ కట్ చేస్తే.. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండు నెలలు కావస్తున్నా.. ఇంకా ప్రభుత్వ మద్యం షాపుల్లో గత బ్రాండ్లే అమ్ముతుండటం గమనార్హం. అంతే కాదు.. అప్పటి ధరలే కొనసాగిస్తుండడంతో మందుబాబులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైగా ప్రస్తుతం ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ప్రీమియం బ్రాండ్లు దొరకడం లేదు. గుంటూరు పరిధిలో కొన్ని ప్రాంతాల్లో ఒకటి రెండు బ్రాండ్లతో పాటు కింగ్ ఫిషర్ బీర్లు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే మందుబాబులు ఎక్కువగా మాన్షన్ హౌస్, మార్ఫియస్, బ్లెండర్స్ ప్రైడ్, రాయల్ స్టాగ్, రాయల్ ఛాలెంజ్ వంటి బ్రాండ్లను

మిగతా 3లో..

## మహనీయుల పేర్లు పెట్టడం హర్షనీయం.. పవన్ కళ్యాణ్



అమరావతి, మేజర్ న్యూస్: భావితరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ విద్యాశాఖలో పథకాలను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు,

మిగతా 3లో..

## ఏ' అంటే అమరావతి.. 'పీ' అంటే పోలవరం



### కేంద్ర మంత్రి పెమ్మసాని వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇస్తుందని ఎవరూ ఊహించలేదని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఎంత ఖర్చయినా భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు, మూడేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేలా కేంద్రం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. " ఏ అంటే అమరావతి.. పీ అంటే పోలవరం. ఈ రెండు నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. కేంద్రం కూడా అందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తోంది. అమరావతికి రూ.2500 కోట్లతో రైల్వే లైన్ మంజూరైంది. రూ.12 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల విలువైన అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కూడా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అమోదం తెలిపారు. దీనికి అవసరమైన

మిగతా 3లో..

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా పాడిపంటలతో ఉండాలి...

### అమ్మవారి బోనాల కొలుపుల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** నగర పంచాయతీలోని లైబ్రరీ సెంటర్ నందుగల మహాలక్ష్మమ్మ అమ్మవారి బోనాల కొలుపుల జాతర కార్యక్రమంలో ఆదివారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ఐదు సంవత్సరాలకి ఒకసారి జరిగే మహాలక్ష్మి అమ్మవారి బోనాల కొలుపుల జాతరకు భారీగా మహిళలు బోనాలు సమర్పించడం చాలా సంతోషంగా ఉందని , అమ్మవారి దయతో వర్షాలు బాగా కురిసి పాడిపంటలతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని

మిగతా 3లో..

## ఆర్ఎంపీల అనుభవరాహిత్యం వల్లే ఇలా జరుగుతోంది

- త్వరలో మంత్రికి తమ సమస్యలు విన్నవిస్తాం.
- ఆర్ఎంపీలు సక్రమంగా వైద్యం చేసేలా విధి విధానాలు రూపొందిస్తాం
- నేటి దిన పత్రిక సూర్య కథనం పై స్పందన

... 3లో..



## ప్రధాన మంత్రి మంకీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న భాజపా నాయకులు



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురంలో మంకీ బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు వీక్షించారు. భారత ప్రధాన నరేంద్ర మోడీ మనకి బాత్ ప్రోగ్రాంను నెల చివరి ఆదివారం రోజు కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నారు.దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ కార్యక్రమం ద్వారా వివరిస్తున్న సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ మోదీ 3.0 ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు మునుపెన్నడూ లేనివిధంగా నిధులను కేటాయించి అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టులకు ప్రాణం పోసింది అని తెలిపారు ఈకార్యక్రమంలో ఫిరంగిపురం మండల భాజపా నాయకులు కాశీ విశ్వనాథరెడ్డి,గొర్రెపాటి చంద్రశేఖర రావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చదలవాడ శ్రీనివాసరావు,మాదాను కిరీటి,వందనాలు జోజప్ప,తూనుగుంట్ల అరవింద్ బాబు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**తుళ్లూరు మేజర్ న్యూస్..** రాజధాని ప్రాంతమైన మండల కేంద్రంలోని తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. గుండె ,గర్భకోశా ఎముకలు ,లివర్, కిడ్నీ, షుగర్, బీపీ, వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు సుమారు 350 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులను పంపిణీ చేశారు గుంటూరు రమేష్ హాస్పటల్ బృందం ఈ మెగా వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు ఉచితంగా సేవలు చేస్తున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సోమయ్య జొన్నలగడ్డ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

## జనసైనికులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గంలో నాలుగో విడత జనసేన క్రియాశీల సభ్యత్వాలు దిగ్విజయంగా జరుగుతున్నాయి. లాలుపురం గ్రామంలో జనసైనికుడు పతేళ్ల అరవిందస్వామి 500 పైచిలుకు సభ్యత్వాలు పూర్తి చేసిన సందర్భంగా పత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు గా లాలుపురం జనసేన పార్టీ ఆఫీసులో అరవింద స్వామిని ఘనంగా సత్కరించారు. ఈ సభ్యత్వ నమోదును దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కాటూరి శ్రీనివాసరావు మాస్టర్ ని కూడా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొంటున్న నియోజకవర్గంలో వాలంటీర్లు అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ప్రత్తిపాడు నియోజకవర్గంలో మిగిలిన వాలంటీర్లు కూడా అరవిందస్వామిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ముందుకు వెళ్లాలని అలానే రేపు చివరి రోజు కాబట్టి వాలంటీర్లు అందరూ ఎక్కువ సభ్యత్వాలు చేసి జిల్లాలో మొదటి స్థానంలో ప్రత్తిపాడు నియోజకవర్గాన్నీ ఉండేవిధంగా ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి డేగల లక్ష్మణ్ , గుంటూరు నగర ఉపాధ్యక్షులు చింత రేణుక రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాటూరు శ్రీనివాసరావు మాస్టర్, జనసేన నాయకులు నాగినేని సునీల్ కుమార్, లాల్ పురం గ్రామ జనసేన పార్టీ నాయకులు అక్కి రవి, వెంకటేష్, లక్ష్మీనారాయణ, సజ్జల రవి, వీరయ్య , తదితరులు పాల్గొన్నారు

## మంగళగిరి పట్టణ రెండవ ఎస్ ఐ గా రవీంద్ర నాయక్



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్** మంగళగిరి పట్టణంకు ఇద్దరు ఎస్ఐ లను నియమించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహించిన ఎస్ఐ ఖాదర్ బాషా రిలీవ్ అవనున్నారు. నగరంపాలెంలో విధులు నిర్వహించిన రవీంద్ర నాయక్ మంగళగిరి పట్టణ ఎస్ఐ గా విధులు చేపట్టారు. మరో ఎస్ఐ గా తాడేపల్లి ట్రాఫిక్ ఎస్ఐ గా ఉన్న నారాయణ విధుల్లోకి చేయనున్నారు.

# సమస్య పరిష్కారానికి విద్యార్థులు ఆలోచనలు చేయాలి

### ఇస్రో డైరెక్టర్ రామ కృష్ణ

### ఆర్.వి.ఆర్ & జె.సి.లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రతి సమస్య ఒక అవకాశంగా భావించి వాటి పరిష్కార మార్గానికి విద్యార్థులు ఆలోచనలు చేయాలని ఇస్రో డైరెక్టర్ బి.యెన్. రామ కృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ %ఽ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 36 వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా రామ కృష్ణ, మరియు గౌరవ అతిధిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ ఐ/సి ప్రొఫెసర్. కంచర్ల గంగాధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధులను కళాశాల అధ్యక్షులు డా: రాయపాటి శ్రీనివాస్ మరియు పాలకమండలి సభ్యులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. తొలుత ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలోని రాయపాటి వెంకట రంగారావు, జాగర్లమూడి చంద్రమౌళి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల యెన్.సి.సి.విభాగ విద్యార్థులు గౌరవ వందనం, కవాతుతో అథిధులు సభాస్థలి కి చేరుకున్నారు. అతిధులు, కళాశాల పాలకమండలి సభ్యులు జ్యోతీ ప్రజ్వలన చేసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించి, కళాశాలలో బోధనా కోర్స్ లను, వార్షిక ఫలితాలను గూర్చి ఆయన వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఐ అన్ని రంగాల పై అధిక ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా ఎంచుకున్న రంగాల్లో ఉత్తమ ఫలితాల సాధన దిశాగా నిత్యం కృషి చేయాలని చెప్పారు. అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో కీర్తి అగ్ర స్థానంలో ఉందని, స్పేస్ ఇండస్ట్రీ లో 300 బ్రిలియన్ డాలర్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని, వెల్లడించారు. దానిలో భారత దేశ వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉండడం బాధాకరమని, వీటిని వృద్ధి చేసుకోవడంలో ప్రభుత్వ తోడ్పాటుతో పాటుగా ప్రైవేట్ సంస్థల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి విద్యార్థులు అంకుర పరిశ్రమల స్థాపనలు వైపు దృష్టి సారించాలని కోరారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ ఐ/సి ప్రొఫెసర్. కంచర్ల గంగాధర్ మాట్లాడుతూ ....విద్యార్థులు భారత దేశ అభివృధే లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేయాలని, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ కోర్స్ లకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు నెలకొన్నాయని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించినా కూడా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని స్వదేశ అభివృద్ధికి వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. 2020 - 24 సంవత్సర 36 వ బ్యాచ్ విద్యార్థులలో సివిల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ & బిజినెస్ సిస్టమ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ పూర్తి చేసుకున్న 1066 మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలను, మరియు 161 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ లకు పి.జి పట్టాలను అతిథులు అందజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను ఈ వేడుకల్లో పాల్గొన్న అతిధులు మరియు పాలక మండలి సభ్యుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమ లో కళాశాల యాజమాన్యం అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డా: జగదీశ్ కుమార్ మద్దినేని,కళాశాల సెక్రటరీ %ఽ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల పాలక మండలి సభ్యులు జాగర్లమూడి సురేష్, కె. రంగారావు, పి. గోపి చంద్, కొర్రపాటి రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ %ఽ% డి డైరెక్టర్ డా: కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %ఽ% అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, చంద్రశేఖర రావు, కళాశాల డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా లావు రత్తయ్య పుట్టినరోజు వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాత్రమే తారతమ్య భేధాలు లేకుండా శుభాకాంక్షలు తెలియజేస్తారని అన్నారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తే తాను ఇంకా ఎక్కువ సంతోషిస్తామని తెలియజేశారు. విద్యార్థులతో తనకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిదని, అందుకోసమే ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును ఇలా విద్యార్థుల మధ్య జరుపుకోవడానికి ఇష్టపడతానని పేర్కొన్నారు. సాధారణ ఆలోచనలతో కాకుండా క్రియేటివ్‌గా ఆలోచిస్తేనే విజయం సాధించగలరని విద్యార్థులకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలోనే విద్యార్థులు సరైన దిశగా ఎదగలగరనే సిద్ధాంతాన్ని తాను మొదటి నుంచి నమ్ముతున్నానని చెప్పారు. అదే సూత్రాన్ని తాము ప్రతి పాఠశాల, కళాశాలల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. కాబట్టే తమ విద్యార్థులు ఎన్నో అద్భుతాలు చేయగలుగుతున్నారని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విజ్ఞాన్ సిబ్బంది కురిపిస్తున్న అభిమానం వల్లనే తాను దినదినం మరింత ఉత్సాహంగా శ్రమించడానికి కావాల్సినంత శారీరక శక్తిని, మానసిక శక్తిని ఇస్తున్నాయన్నారు. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. విజ్ఞాన్ సంస్థలు ఇంత అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం ఏంటంటే ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరూ ఇష్టపూర్వకంగా, సంతోషంగా పనిచేయడం వల్లనే సాధ్యమైందన్నారు. జీవితంలో ఎవరైనాసరే ఉన్నత స్థాయికి చేరాలంటే వారు ఎదుర్కొనే కష్టాలు, చేసే త్యాగాలను బట్టే వాళ్లకు ఫలితం



లభిస్తుందన్నారు. అనంతరం పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ బీ.రుద్రమదేవి, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, లారా ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహన్‌రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వే రికార్డులు పరిశీలించిన కమిషనర్ జయలక్ష్మి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం తహశీల్దార్ కార్యాలయ పరిధిలో జరుగుతున్న రీ-సర్వే పనులకు సంబంధించి రికార్డులను, రిజిస్టర్లతో పాటు వెట్-ల్యాండ్ ను రాష్ట్ర భూ పరిపాలన చీఫ్ కమీషనర్ జి. జయలక్ష్మి, సర్వే, సిటిల్మెంట్స్ మరియు ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ లత్కర్ శ్రీకేష్ బాలాజీ రావు తో కలసి ఆదివారం పరిశీలించారు. పిరంగిపురం తహశీల్దార్ కార్యాలయ పైఅంతస్తులో వున్న రీసర్వే కి సంబంధించిన కార్స్ బేస్ స్టేషన్ ను తనఖీ చేశారు. దీని నిర్వహణ మరియు పని చేయు విధానం గురించి సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం నందు నిర్వహించే వెబ్ ల్యాండ్ యొక్క వివరాలు డిప్యూటీ తహశీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిరంగిపురం డిప్యూటీ తహశీల్దార్ రాజా రమేష్, మండల సర్వేయర్లు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్ల వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురంలోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీ సదావర్తి అన్నదాన సత్రము, ఎన్.ఎన్.ఆర్.ఐ మెడికల్ కాలేజి ఆస్పత్రి, చినకాకాని నేత్ర వైద్య నిపుణులు, గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి శుక్ల నిర్ధారణ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు వైద్యులు నేత్ర పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సదావర్తి అన్నదాన సత్రం ఫౌండర్ గుర్రం నాగేశ్వరరావు ధర్మపత్ని గుర్రం ఉషారాణి మాట్లాడుతూ నేత్ర వైద్య శిబిరంలో 260 మంది పరీక్షలు చేయించుకోగా 76 మందికి శుక్లాలు నిర్ధారించబడ్డాయి. వారిని ఎన్.ఆర్.ఐ జనరల్ హాస్పటల్ కు తీసుకు వెళ్ళి ఉచితముగా ఆపరేషన్ చేయించి ఫిరంగిపురంలో విడిచిపెడతామన్నారు.

# విజ్ఞాన్స్ వర్సిటీ విద్యార్థుల అ'పూర్వ' కలయిక

- సందడిగా విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- ఒకేసారి 26 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు హాజరు
- దేశ విదేశాల నుంచి హాజరైన విద్యార్థులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటుంబ పరిస్థితుల వరకు పలకరింపులు.. పులకరింతలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సందడికి వేదికయ్యింది. 1997 నుంచి 2023 విద్యాసంవత్సరంకు చెందిన 26 బ్యాచెస్ విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో శనివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కలిసారు. రెండున్నర దశాబ్దాల అనంతరం కలిసిన వారంతా సందడిగా, సరదాగా, హుషారుగా గడిపారు. అలనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకున్నారు. ఎవరెక్కడ స్థిరపడ్డారో తెలియజేయడంతో పాటు మిత్రులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వీయ చిత్రాలు, బృంద చిత్రాలు దిగారు. యూనివర్సిటీలో చదివిన రోజులను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరూ కొత్త అనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థికి కృతజ్ఞతలు తెలియజేసారు. జీవితంలో మీరందరూ వృత్తిపరంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మీరందరూ మీ మీ రంగాల్లో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు మరిన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. మీరందరు ఇచ్చిన సహకారంతో ప్రస్తుతం విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రముఖ విద్యాసంస్థలతో పోటీపడే స్థాయిలో నిలబడిందన్నారు. విద్యార్థులు ఎవరైనా బీటెక్‌తోనే ఆగిపోయింటే ఉన్నత చదువులైన మాస్టర్స్, పీహెచ్‌డీలు చేయాలని పిలుపునిచ్చారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అనతికాలంలోనే ప్రతిష్టాత్మకమైన నాక్ ఏం గ్రేడ్ , ఎన్ఐఆర్ఎఫ్‌లో 75వ ర్యాంక్, ఎన్‌బీఏ, క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో డైమండ్ రేటింగ్ వంటి అక్రిడిటేషన్లు సాధించిందని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ బీ.రుద్రమదేవి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవే బ్రాండ్లు.. అవే ధరలు

(మొదటిపేజీ తరువాయి)

కోరుకుంటారు. ఇక టీచర్స్, 100 పైపర్స్, రెడ్ బుల్, బ్లాక్ లేబుల్ బ్రాండ్లు ఎగువ మధ్యతరగతి, ఆపై స్థాయి వర్గాలు కోరుకుంటారు. ప్రభుత్వం మారితే ఆ బ్రాండ్లు వస్తాయని అందరూ ఆశగా ఎదురు చూశారు. నేటికీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యాభై రోజులు దాటినా అది నెరవేరలేదని మండిపడుతున్నారు. గతంలో చీప్ లిక్కరు పేదవాడికి అందుబాటు ధరలోనే ఉండేది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ధరలు అమాంతం పెంచేశారు. అంతేకాదు మద్యం షాపుల్లో పరిమిత బ్రాండ్లను మాత్రమే విక్రయించారు. ఈ విషయాన్ని టీడీపీ నేతలే స్వయంగా ఆరోపించారు. ఇక మరికొంతమంది టీడీపీ నాయకులు అయితే జే బ్రాండ్లు అంటూ బహిరంగంగా మద్యం బాటిళ్లను ప్రదర్శించి విమర్శించారు. పార్టీ అధినేత చంద్రబాబు సైతం ఎన్నికల ప్రచారాల్లో ఈ మద్యం అమ్మకాలను ప్రధాన అస్త్రంగా వినియోగించుకున్నారు. ప్రాణాంతకమైన బ్రాండ్లను తాగొద్దని పిలుపునిచ్చారు. నిజానికి అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వంలో లిక్కర్, చీప్ లిక్కర్ ధరలు సామాన్యుడికి అందుబాటులోనే ఉండేవి. మందుబాబులకు నచ్చిన బ్రాండ్లు దక్కేవి. దానితో రోజువారీ సంపాదనపై ఆధారపడే వ్యక్తులు తమ ఆదాయాన్ని కొంత మద్యానికి కేటాయించి మిగిలిన డబ్బును ఇంట్లో ఇచ్చేవారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వైన్ షాపులను రద్దుచేసి ఎక్కువ ధరలతో ప్రభుత్వ మద్యం దుకాణాల సంస్కృతికి తెరలేపారు. దానితో పేదవాడి సంపాదన మొత్తం మద్యానికే ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందనే వాదనలు చాలా కాలం జరిగాయి. ఇక ఒకవైపు దేశం మొత్తం డిజిటల్ విప్లవం నడుస్తుంటే మద్యం షాపుల్లో మాత్రం నగదు అమ్మకాలు జరిగాయి. ఈ డబ్బు నేరుగా ఎక్కడికి వెళ్ళిందో ఎవరికి అంతుచిక్కని పరిస్థితి. కాగా కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినా ఇంకా ఆ పాత బ్రాండ్ల అమ్మకాలు కొనసాగుతున్న వైనంపై వివిధ వర్గాల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త మద్యం పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించిన దాఖలాలు లేవు. దీంతో కొత్త లిక్కర్ పాలసీ వచ్చే వరకూ అంటే సెప్టెంబర్ వరకూ గత ప్రభుత్వంలో విక్రయించిన బ్రాండ్లనే కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. దీంతో మరో రెండు నెలల వరకూ రాష్ట్రంలో మందుబాబులకు పాత బ్రాండ్లే దిక్కయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాత స్టాకు అయిపోయిన తర్వాత ప్రభుత్వం తీసుకునే నిర్ణయం బట్టి ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు పాత బ్రాండ్లు తాగుతున్న మందుబాబులపై ధరల భారం అసంతృప్తికి గురిచేస్తోంది. ఏది ఏమైనా ఎన్నికల ముందు మద్యం ధరలు తగ్గించి నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకు వస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మందుబాబులు కోరుకుంటున్నారు.

# ఆర్ఎంపీల అనుభవరాహిత్యం వల్లే ఇలా జరుగుతోంది

**గుంటూరు వైద్యం ,మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఆర్ఎంపి అండ్ పి ఎం పి కమ్యూనిటీ పారామెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు " నేటి దినపత్రిక సూర్యలో " ఆదివారం ఆర్ఎంపీలపై వచ్చిన కథనానికి స్పందించారు. ఈ మేరకు సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు. స్టేట్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం .శేష సాయి మాట్లాడుతూ కేవలం కొంతమంది ఆర్ఎంపీలు అనుభవ రాహిత్యం వలన కొన్ని లోపాలు జరుగుతున్నాయని చెప్పారు. తాము గత సమావేశంలో సభ్యులందరికీ పలు సమస్యలపై సూటిగా చెప్పామన్నారు. ఆర్ఎంపీలు మెడికల్ ప్రాక్టీషనర్లు మాత్రమే అన్నారు. వారు డాక్టర్లు కాదని స్పష్టం చేశారు. ఆర్ఎంపీలు వారి దగ్గరకు వచ్చే రోగులకు మొదటిగా ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాలని స్పష్టం చేశారు.ఏదైనా రోగి పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న ఎంబీబీఎస్ డాక్టర్ కి రిఫర్ చేసి సమస్యని పరిష్కరించాలన్నారు. ఈ విషయాన్ని కూడా . గతంలో తాము ఆర్ ఎంపీలకు వివరించడం జరిగిందన్నారు. అయితే కొంతమంది రాగానే ఇంజక్షన్లు ఇవ్వడం సెలైన్లు పెట్టడం అడ్డగోలుగా మందులు రాయటం స్థాయికి మించి ప్రతిదానికి పరీక్షలు చేయటం మంచిది కాదన్నారు. రోగికి ఉన్న అనారోగ్య సమస్యలను గుర్తించి దానిని తగ్గించే లా ముందు మందులు ఇవ్వాలని సూచించారు ఇలా కాకుండా. అత్యధిక మోతాదులో మందుల డోసులు పెంచి కాసులు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిపై త్వరలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరతామన్నారు. అలాగే ఆర్ఎంపీల విధి విధానాలపై ప్రభుత్వం నుండి ఆదేశాలను జారీ చేయాలని కోరుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జి .కృష్ణమూర్తి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్ ఏ .సత్తార్ వైస్ ప్రెసిడెంట్ షేక్. బాబు స్టేట్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం శేష సాయి ట్రెజరర్ జి. శివరామకృష్ణ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టీ. నర్సింహారావు రాష్ట్ర మహిళా విభాగం చైర్పర్సన్ ఆర్ ప్రసూనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల పేర్లు పెట్టడం హర్షనీయం.. పవన్ కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి)

మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. ఈ మేరకు పవన్ ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారని గుర్తు చేశారు. ఆ దుస్సంప్రదాయానికి మంగళంపాడి.. విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామమని కొనియాడారు.

**డాక్టర్ సర్వేపల్లి పేరుతో..** పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో అమలు చేయడం సముచితమని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సమర్ధంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు.

**మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరు..** మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇందుకు భిన్నంగా'అపర అన్నపూర్ణ' డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరం స్వాగతించాలన్నారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడుతాయని అభిప్రాయపడ్డారు.

**యువతలో స్ఫూర్తి నింపేలా కలాం పేరు..** మన దేశపు మిస్సైల్ మ్యాన్ డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకొన్నారని తెలిపారు. తదనంతరం రాష్ట్రపతిగా ఆదర్శవంతంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. కలాం జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుందని చెప్పారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారని అన్నారు. ఆ మహనీయుల దివ్యాశీసులు, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.

**పాత పేరు.. కొత్త పేరు..** జగనన్న అమ్మ ఒడిని తల్లికి వందనంగా, జగనన్న విద్యా కానుకను సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రగా, జగనన్న గోరుముద్ద పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంగా, మన బడి నాడు నేడును కాస్త మన బడి మన భవిష్యత్తు స్వేచ్ఛ బాలికా రక్షగా జగనన్న ఆణిముత్యాలును అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారంగా మార్చారు.

# కన్నుల పండగ అద్దంకమ్మ తల్లి బోనాలు



**తాడికొండ మేజర్ న్యూస్ :** ఆషాఢ మాసం సందర్భంగా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ దేవత అద్దంకమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతతో కలిసి గ్రామంలోని మహిళలందరూ మట్టి కుండలు తలపై ధరించి భక్తిశ్రద్ధలతో ఊరంతా ఉత్సవం చేశారు. గ్రామంలోని ప్రతి వీధిలో భక్తులు అమ్మవారికి పసుపు నీళ్లతో అభిషేకం చేస్తూ మొక్కులు చెల్లిస్తూ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ఆలయం వద్ద చేరుకొని కర్పూర హారతి అందించారు. కూరగాయలతో అలంకరించిన శాకంబరీ అవతారంలో అమ్మవారి భక్తులందరికీ దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గుంటుపల్లి మధుసూదన రావు, తోకల వెంకటేశ్వర్లు, నెల్లూరు కాంతారావు, కుంభ శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఏ' అంటే అమరావతి.. 'పీ' అంటే పోలవరం

(మొదటిపేజీ తరువాయి)

భూ సేకరణకు కేంద్రం సహకరిస్తోంది. వెనకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను కూడా కలిసి.. ఆయా జిల్లాల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేకంగా నిధులు ఇస్తోంది. రాష్ట్రానికి రెండు మేజర్ పారిశ్రామిక కారిడార్లు రానున్నాయి. వివిధ ప్రాజెక్టుల రూపంలో దాదాపు రూ.80 వేల కోట్ల నిధులు రాష్ట్రానికి వస్తున్నాయి. కేంద్ర పథకాల ద్వారా మరిన్ని నిధులు వస్తాయి" అని పెమ్మసాని తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా పాడిపంటలతో ఉండాలి...

(మొదటిపేజీ తరువాయి)

ఆకాంక్షించారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలు , ప్రత్యేకంగా రైతులందరూ కూడా అనేకమైన ఇబ్బందులు పడ్డారని , మన ప్రభుత్వంలో గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని , అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి , తంగేళ్ల శ్రీనివాసరావు , డాక్టర్ కర్నాటి వరలక్ష్మి , అక్కినపల్లి బాలయ్య , నర్రా పుల్లయ్య , నెల్లూరి రామకోటయ్య , సొసైటీ నారాయణ , వేముల తిరుమల కుమార్ , పగడాల భాస్కరరావు , అంబటి శేషగిరిరావు ,కొప్పుల గిరి , కూరాకుల నాగేశ్వరరావు , భూషణం చెన్నయ్య , మునగా నిమ్మయ్య , నాయబ్ అబ్దుల్లా , బొమ్మన బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# ప్రజాసమస్యలు వేగంగా పరిష్కరిస్తాం

**గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేగళ్ళా మాధవి**

**పలు సిసి రోడ్లు, సైడ్ కాలువలకు శంకుస్థాపన**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని 44 వ డివిజన్ ఆంజనేయపేట , సాకేతపురం లో గల సీసీ రోడ్లు .సైడ్ డ్రైనేజీలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భముగా స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారించాలని అధికారులను సూచించారు. పారిశుధ్యం విషయంలో రాజి పడే ప్రసక్తే లేదని, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తీసిన వ్యర్థాలను అదే రోజు తొలగించాలని సూచించారు. ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని, ప్రజా సమస్యలను ఎప్పుడయ్యిన నేరుగా తన దృష్టికే తీసుకొనిరావాలని స్థానిక ప్రజలకు కోరారు. యర్రకుల శ్రీనివాసరావు, కన్నసాని విజయ్ కుమార్. కన్నసాని బాజీ,మద్దిరాల మ్యాని, ఈరంటి వరప్రసాద్, కసుకుర్తి హనుమంతరావు,ఎలుకా వీరాంజనేయులు, పవన్ వెంకీ, ఆవుల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

**కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ ను పరిశీలన..** గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 44వ డివిజన్ లోని వాకింగ్ ట్రాక్ ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు. ఈ సందర్భముగా వాకర్స్ తో ముచ్చటించి, పార్కులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఆహ్లాదం పంచే పార్కులను సుందరంగా తీర్చిదిద్దుతానని,వాకింగ్ ట్రాక్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని గళ్ళా మాధవి హామీనిచ్చారు.

## తాగునీరు వృధా చేయకండి

**లీకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : అబ్దుల్ రఫ్.**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరి నేట పట్టణము లలితా ఆప్టికల్స్ ఎదురుగా నెల రోజుల నుండి మంచి నీటి పైపు పగిలి పెద్ద మొత్తములో నీరు డ్రైనేజీ కాలువల పాలవుతున్నా పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది. మంచి నీటి చెరువులో నీరు లేకపోవడముతో ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బంది పడగూడదని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సంబంధిత మంత్రి తో మాట్లాడి సాగర్ కాలువల ద్వారా నీరు తెప్పిస్తుంటే మాకేమయిందిలే అని పట్టీ పట్టనట్లున్న అధికారులు. మునిసిపాలిటీలో లీకులు సరిచేయడానికి సుమారుగా 8మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది ఉన్నా లీకులు ఎందుకు అరికట్టలేక పోతున్నారో అర్ధం కాని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి ఇబ్బంది రాకుండా కష్టపడుతున్న శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశయాన్ని కాపాడగలనీ. అబ్దుల్ రౌఫ్ మాజీ ఉప ప్రతిపక్ష నాయకుడు. కోరారు.

## హోరా హోరీగా జనసేన సభ్యత్వ నమోదు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు వినుకొండ నియోజకవర్గంలో హెూరాహెూరీగా జరుగుతుంది. వినుకొండ పట్టణంలోని మూడు నాలుగు వార్డు ఇందిరానగర్ నందు నియోజకవర్గ ఇన్చార్జి కొంజేటి నాగ శ్రీను రాయల్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగ శీను మాట్లాడుతూ క్రియాశీల సభ్యత్వం ప్రతి ఒక్కరికి అవసరమని, సభ్యత్వ నమోదు చేసుకోవడం కుటుంబానికి ఒక భరోసా, పార్టీకి బలమని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాభిషేక మహెూత్సవానికి నవతరం పార్టీకి ఆహ్వానం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఆగస్టు 8వ తేదీన గుంటూరు విజ్ఞాన మందిరంలో జరిగే పట్టాభిషక మహోత్సవానికి నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యాన్ని ఆదివారం కాపు జేఏసీ సభ్యులుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ అమ్మ శ్రీనివాస్ నాయుడు మరియు జేఏసీ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కాపు జేఏసీ ఆధ్వర్యంలో పట్టాభిషేక మహెూత్సవం మరియు ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధుల విజయోత్సవ సన్మాన సభ జరగనుంది. చిలకలూరిపేటలో జరిగిన కాపు సంఘాల సమావేశంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ టైలర్స్ శ్రీను, తన్నీరు రామారావు, పాపన లక్ష్మీ మోహనరావు, రాష్ట్ర కాపు యూత్ అధ్యక్షులు చింతం శ్రీనివాసరావు, మునగాల రమేష్, పానకాల రాంబాబు, ముత్యాలయ్య, వీరాంజనేయులు, కాపు సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ స్టెల్లాల్ పాఠశాలలో గులాబీ రంగు దినోత్సవం




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** స్థానిక మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో గులాబీ రంగు దినోత్సవం నిర్వహించారు గులాబీ రంగు దుస్తులతో మోడరన్ స్టెల్లార్ చిన్నారులు అలరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులు వివిధ రకాల వస్తువుల గురించి సులువుగా తెలుసుకుంటారనీ ప్రిన్సిపల్ ఫణి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలందిస్తున్న శివశక్తి ఫౌండేషన్

**శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 40వేల మందికి కంటి శుక్లం ఆపరేషన్‌లు పూర్తి : ఎమ్మెల్యే జీవీ**





**వినుకొండ, మేజర్ న్యూస్ :** శివశక్తి ఫౌండేషన్ ద్వారా శంకర నేత్రాలయం సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటి వరకు 40వేల మంది అవ్వ తాతలకు కంటి శుక్లం ఆపరేషన్లు చేయించి ఆదుకోవడం జరిగిందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈనెల 14వ తేదీ వినుకొండలో జరిగిన మెగా కంటి వైద్య శిబిరంలో శంకర కంటి వైద్య నిపుణుల బృందం కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 1900మంది వృద్ధులకు కంటిశుక్ల ఆపరేషన్లు అవసరమైనదని నిర్ధారించగా ఆదివారం రెండు బస్సుల్లో సుమారు 100 మందిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా శంకర కంటి ఆసుపత్రి పెద్దకాకానికి తరలించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించి పరామర్శించారు. గతంలో ఒక కన్ను ఆపరేషన్ చేయించుకుని రెండవ కంటి శుక్లాం ఆపరేషన్కు వెళ్లేవారిని గత అనుభవాలను అడిగి తెలుసుకుని కొత్తగా వెళ్తున్న వారికి ధైర్యం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత ఇరవై ఐదు ఏళ్ళుగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా నియోజవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ శంకర కంటి ఆసుపత్రి, శివశక్తి ఫౌండేషన్ సౌజన్యంతో 40వేల మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయించి ఆదుకోవడం జరిగిం దన్నారు. సర్వేంద్రియాం నయనం ప్రధానం అన్ని అవయవాళ్ళ కంటే కంటి చూపు ప్రధానమని భావించి శివశక్తి ఫౌండేషన్ వృద్ధులకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయిస్తుం దన్నారు. తన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మా కుటుంబం ప్రజాసేవకు అంకితమై ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని, శివశక్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగుదేశం అధ్యక్షులు పఠాన్ ఆయూబ్ ఖాన్, పివి సురేష్ బాబు, కాకాని హరిబాబు, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ దంపతులు





**వినుకొండ, మేజర్ న్యూస్**

స్థానిక ఎన్ఎస్పి కాలనీలో వేంచేసియున్న శ్రీ సమర్థ సద్గురు సాయిబాబా మందిరంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు పాల్గొన్నారు. ఎన్ఎస్పి కాలనీలోని షిరిడీ సాయినాధుని మందిరం నందు 21వ తారీకు నిర్వహించవలసిన గురు పౌర్ణమి వేడుకలను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, లీలావతి సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ సాయి బాబా దయవలన జిల్లా, నియోజకవర్గ ప్రజలం దరూ సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆయన స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సతీసమేతంగా ప్రారంభించారు. అనంతరం స్వామివారి స్వీకరించి ఆయన కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఆయాబ్ ఖాన్, సంఘ సేవకులు పివి సురేష్ బాబు, కాకాని హరిబాబు, జానీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరో వార్డులో మెరుగుపడిన పారిశుధ్యం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో గత వారం రోజుల నుండి మునిసిపల్ అధికారులు చేపట్టిన శానిటేషన్ పనుల పరిశీలన కార్యక్రమం ఆదివారం 6 వ వార్డులో చేపట్టడం జరిగింది. సాయి బాబా మందిరం వద్ద డ్రైయిన్ యందు మురుగు నీరు పూర్తిగా నిలిచిపోవడాన్ని స్థానికులు అధికారులకు చూపించడం జరిగింది. సదరు డ్రైయిన్ యందు నిల్వ ఉన్న వ్యర్థాలను జేసీబీ ద్వారా తొలగించాలని ఆదేశించారు. అనంతరం పోలిరెడ్డి పాలెం వద్ద నూతనంగా నిర్మించిన గృహాలకు సైడ్ కాల్వ లేదని స్థానికులు కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే మురుగు నీరు పోయె విధంగా తాత్కాలిక కాల్వను ఏర్పాటు చేస్తామని కమీషనర్ వారికి తెలిపారు. అనంతరం సచివాలయం భవనం ముందు పైపుల లీకులను, లక్ష్మీ నరసింహా కాలనీ ప్రాంతంలో మురుగు నీరు ప్రవహించే కాల్వ మూసుకుపోయిందని పలువురు తెలియజేసారు. అలాగే లక్ష్మీ నరసింహా కాలనీ చివరి లైను వద్ద కరెంటు స్థంభం పూర్తిగా శిథిలమైపోయిందని, తక్షణమే నూతనంగా కరెంటు స్థంభం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.





# పత్తి పంటకు కలుపు కష్టాలు

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** అన్నదాతకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే పత్తి పంట సాగు చేసి ఇరవై, ముప్పై రోజులు అవుతోంది. మిర్చి సాగుకు కూడా సన్నద్ధమవుతు ఇప్పటికే నారుమడుల్లో విత్తనాలును విత్తు కుంటున్నారు. అదేవిదంగా వరి పొలాలను సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. అయితే గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి పొలాల్లో కలుపు విస్తరంగా మొలిచింది. పంట మొక్కలకు మించి పెరుగుతున్న కలుపుతో అన్నదాతలు అవస్థలుపడుతున్నారు కలుపు నియంత్రణకు ఎకరాకు 3 వేలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కల మధ్య కూలీలతో, అరక తో అంతర సేద్యం చేస్తూ కలుపుని తొలిగించుకుంటున్నారు. అయితే వరుణగ్రహం వీడలేదు. సాగు ఆరంభం నుంచే అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొందని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఈలపాట కళాకారుడికి సత్కారం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండలం పసుమర్రులో ఉన్న అంతర్జాతీయ ఈల పాట కళాకారులు ఏ.ఆర్.లయను స్థానిక సమాజ సేవకులు, సాహితీ వేత్త డా.చుక్కా విన్సెంనెట్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఏ.ఆర్ లయ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు రివార్డులు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సత్కారం చేసినట్టు విన్సెంట్ పాల్ తెలిపారు. అదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొంత భాగ్యరాజు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, వెంకట్, దార్ల బుజ్జిబాబు వున్నారు.

# నేటి పిల్లలు దేశ సేవలో పాలుపంచుకోవాలి




**రెంటచింతల, మేజర్ న్యూస్ :** రెంటచింతల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన బాలబాట ఆర్గనైజర్ లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమానికి కార్డ్స్ సమస్త పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్య లేకపోతే సమాజంలో సరైన గౌరవం ఉండదని అందుకోసం డెవలప్మెంట్ ఆర్గనైజర్ మీ పల్లెల్లో విద్య అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు ఏఎన్ఎం సుజాత మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో డయేరియా జ్వరాలు డెంగి జ్వరాలు రాకుండా ఉండటానికి మన చేతుల్లో ఉందని కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని ఇంటి పరిశుభ్రతనే ఉంచు కోవాలని బయట తినుబండారాలు తినకూడదని చేతులు శుభ్రంగా కడుకోవాలని నేను కూడా గతంలో ఈ బాలబాటలో డివో గా పని చేశానని ఇది చాలా మంచి కార్యక్రమం అని ఆమె అన్నారు బెస్ట్ క్లబ్ అధ్యక్షుడు నంద నాయక్ మాట్లాడుతూ ఈరోజు నేను బ్యాంకు మేనేజర్ గా పని చేయడానికి బాలబాట నాకు ఎంతో చిన్నప్పుడు ఉపయోగపడింది అని విద్య ద్వారానే సమాజం మార్పు వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ ప్రసాదు ఏ సి ఓ వేల్పుల రవి తదితరులు మాట్లాడారు అనంతరం 25 మంది డివోలకు రెండు నెలల ప్రయోజనం అందించారు 1200 కుటుంబాలకు పది రకాల కూరగాయ విత్తనాలు చిక్కుడు బీరకాయలు సొరకాయ గోంగూర బెండకాయ దొండకాయ కాకరకాయ తదితర విత్తనాలను కార్డ్స్ సమస్త ద్వారా ప్రభుదాస్ గారు పంపిణీ చేశారు పిల్లలు రేపటి పౌరులు అని దేశ సేవలో పాలుపంచుకోవాలని ప్రభుదాస్ సీనియర్ న్యాయవాది కలివేల ప్రభుదాస్ అన్నారు,అనంతరం బాలబాట డిఓ లకు డ్రిల్లు ఆటలు పాటలు నేర్పించారు

## బాలికల, మహిళల రక్షణ చట్టాలను తెలుకోవాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** భారతీయ చట్టం బాలికల, మహిళలకు కల్పించిన రక్షణ చట్టాలను గురించి తప్పక తెలుసుకోవాలని ఐసీడిఎస్ సూపర్ వైజర్ వి. మాధవి తెలిపారు. మిషన్ శక్తి 100రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక కస్తూరిబా పాఠశాలలో ఆదివారం బాలికలకు రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు, మహిళలకు కల్పించిన భారతీయ చట్టాలను గురించి వివరించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయునులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థునులు పాల్గొన్నారు.

## అమ్మవారి బోనాల కొలుపుల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీలోని లైబ్రరీ సెంటర్ నందుగల మహాలక్ష్మమ్మ అమ్మవారి బోనాల కొలుపుల జాతర కార్యక్రమంలో ఆదివారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకి ఒకసారి జరిగే మహాలక్ష్మి అమ్మవారి బోనాల కొలుపుల జాతరకు భారీగా మహిళలు బోనాలు సమర్పించడం చాలా సంతోషంగా ఉందని, అమ్మవారి దయతో వర్షాలు బాగా కురిసి పాడిపం టలతో నియోజకవర్గ ప్రజలు సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి, తంగేళ్ల శ్రీనివాసరావు, డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, అక్కినపల్లి బాలయ్య, నర్రా పుల్లయ్య, నెల్లూరి రామకోటయ్య, సొసైటీ నారాయణ, వేముల తిరుమల కుమార్, పగడాల భాస్కరరావు, అంబటి శేషగిరిరావు, కొప్పుల గిరి, కూరాకుల నాగేశ్వరరావు, భూషణం చెన్నయ్య, మునగా నిమ్మయ్య, నాయబ్ అబ్దుల్లా, బొమ్మన బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ చార్ మజిందర్ వర్ధంతి వేడుకలు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిపిఐ ఎంఎల్ లేబరేషన్ ఆఫీసులో కామ్రేడ్ చార్ మజిన్దర్ వర్ధంతి వేడుకలను కిషాన్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో భూస్వామి వ్యవస్థ కొనసాగుస్తున్నటువంటి సమయంలో రైతాంగ పోరాటాలని నాయకత్వం వహించి,సాయుధ పోరాటానికి పిలిపించి,దేశంలో భూస్వామ్యవస్థను బద్దలు చేయడానికి అనేక పోరాటాలు రూపొందించి,ఉద్యమాలు నడిపిన ఘనత చార్ మజీందర్ కి దక్కుతుందన్నారు. బెంగాల్లో తేయాకు,శ్రీకాకుళం రైతాంగ పోరాటం,కార్మిక పోరాటాలు అనేక రాష్ట్రాల్లో రైతాంగ కార్మిక ప్రజా సమస్యలపై దీనికి కాలమైనటువంటి పోరాటాల నెన్నింటినో ఆయన కొనసాగించారు అన్నారు. ఆస్ఫూర్తి తోటి ఆంధ్ర తెలంగాణ ప్రాంతంలో కొండపల్లి సీతారామయ్య,తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు, ప్రముఖులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. శ్రీకాకుళ రైతాంగ పోరాటం,తెలంగాణ సాయుధ పోరాటం,అనేక రకాల ప్రజా ఉద్యమాల్ని కొనసాగించి పోలీసుల నిర్బంధాన్ని,కేసుల్ని, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా తన ధృఢమైన సంకల్పంతో కార్మిక వర్గాల విముక్తి కోసం అనేక నిర్బంధాలను వ్యతిరేకించి ఉద్యమాలు కొనసాగించినటువంటి చారు మజీందర్ కి నివాళులర్పించటం అదృష్టం గా భావిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్కే ఫిరోజ్, భాస్కర్,ప్రసాద్,దారియముల బుజ్జి బాబు,రైతు సంఘం నాయకులు కామా వెంకటేశ్వర్లు,చెన్నకేశయ్య, అందుగులపాటి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి సుబ్బారావు,ప్రజా సంఘాల నాయకులు పిడుగు విజయకుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వెంటనే సౌకర్యాలు కల్పించాలి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలో గల భ్రమరా టౌన్షిప్ జనిత్ సిటీలో సౌకర్యాలు కల్పించలేదంటూ ఓనర్స్ అసోసియేషన్ మండిపాటు తోపాటు ఆదివారం నిరసన చేపట్టారు. భ్రమర టౌన్షిప్, జనిత్ సిటీ లో ప్లాట్లు అమ్ముకునే సమయంలో యాజమాన్యం వాగ్దానం చేసిన విధముగా సౌకర్యాలైన క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్, పార్కులు,స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్యుత్తు, పారిశుధ్య నిర్వహణ, కళ్యాణ మండపం నిర్మాణం అసంపూర్తిగా ఉండడం,తదితర సౌకర్యలు కల్పించకపోవడంపై వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శ్రీ భ్రమరా కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. టౌన్షిప్‌లో స్థలాలు, భవనాలు కొనుగోలు చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ బ్రమరా యాజమాన్యం సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా యజమానులను భయభ్రాంతు గురి చేస్తూ నిర్మాణ పనులు చేయకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తుండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గుండ్ల కమ్మ నీటిని ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేయడంతో వ్యాధుల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అసోసియేషన్ మీటింగులు నిర్వహించేందుకు క్లబ్ నిర్మాణం జరిగే వరకు కార్యాలయాన్ని తమకు ఇవ్వాలని కోరుతూ డిమాండ్ నోటీసు ను భ్రమరా మేనేజ్మెంట్ కు అంద చేశారు. నూతన కార్యవర్గం ఎంపిక అధ్యక్షురాలుగా అడుగుల రజిని, ఉపాధ్యక్షులుగా బొమ్మిడి శ్రీనివాసరావు, కోడూరు శేషగిరిరావు, సెక్రెటరీగా గురజాల రేణుక, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పివి లక్ష్మయ్య, ట్రెజరర్ భవనాసి శ్రీనివాసరావు మెంబర్లుగా కొండపల్లి బ్రహ్మానందం, మునగాల శేషారెడ్డి, మన్నెం రాజేష్, జి ఎన్ రావు, ఎన్ విజయభారతి లను ఎన్నుకున్నారు.

## కారంపూడిలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం



కారంపూడి, మేజర్ న్యూస్ : ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ట్రస్ట్ సహాయ సహకారాలతో కారంపూడిలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కారంపూడి పట్టణంలోని ఆర్యవైశ్య వీధిలో గల శ్రీ సత్యసాయి బాబా ఆలయం ప్రాంగణంలో ఈ విచిత్ర రక్తనాళాల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి దాదాపు 200 మంది వరకు వృద్ధులకు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు మందులు అందజేశారు. ఈ సందర్భంగా కొంతమంది ఆపరేషన్ తప్పనిసరి అనేవారికి సర్జన్, ఆపరేషన్ కొరకు రెండు రోజుల్లో వారి కొరకు హైదరాబాద్ లోని ఏషియన్ వాస్కులర్ హాస్పటల్ కి ఉచిత బస్సు ఏర్పాటు చేసి, ఆపరేషన్ చేయించి అన్ని ఖర్చులు శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారిచే భరిస్తూ, తిరిగి వారిని కారంపూడికి తీసుకురావడం జరుగుతుందని శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి జిల్లా సభ్యులు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షల్లో పాల్గొన్న వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో పాటు, ఏసియన్ వాస్కులర్ హాస్పటల్ సిబ్బంది మరియు శ్రీ సత్యసాయి సేవా సంస్థల పలనాడు జిల్లా అధ్యక్షులు కారంపూడి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు, పురుగుమందుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



క్రోసూరు, మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన సందర్భంగా రైతులందరు నకిలీ విత్తనాలు, పురుగు మందుల పట్ల అప్రమత్తంగా ఉండి నాణ్యమైనవి మాత్రమే వినియోగించు కోవాలని కామన్ మ్యాన్ అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ సంస్థ అధ్యక్షులు వడ్లమూడి బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ తరుపున గత 8 సంవత్సరాలనుండి రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందుల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అయినప్పటికి ఎంతోమంది రైతులు కంపెనీ వాళ్ళు చెప్పిన మోసపురిత మాటలను నమ్మి నట్టేట అప్పుల పాలయ్యారన్నారు. గత ఏడాది కూడా ఎన్నో గ్రామాల రైతులు నకిలీ విత్తనాలును వినియోగించి కనీసం పెట్టుబడులు కూడా పొందలేకపోయారని గుర్తు చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన వ్యవసాయ అధికారులు సైతం మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ అక్రమార్కులకు వంత పడుతున్నారని విమర్శించారు. రైతులు తాము విత్తనాలు, మొక్కలు కొనే సందర్భంలో తప్పనిసరిగా కొనుగోలు రసీదు పొందాలన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయించే దుకాణదారుల పై ఉక్కుపాదం మోపితేనే రైతులు మోసపోకుండా ఉంటారని పేర్కొన్నారు.

## జర్నలిస్టు ఫోరం ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి




చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఎస్ఎన్ఆర్ ట్విలైట్ హోటల్లో జరుగుచున్న తెలుగు జర్నలిస్టు ఫోరం (టీజే ఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఆదివారం విజయవాడలోని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో ముఖ్యమైనది, మీరు జగన్ చేసే ప్రతి అరాచకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి అధికారంలోకి రావడానికి ఎంతో దోహదపడ్డారు, జగన్ ప్రభుత్వంలో జర్నలిస్టులు ఎంతో ఇబ్బంది పడ్డారు, మీ సమస్యల్ని గాలికి వదిలేశారు, మీ సమస్యల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం గారు, రాజ్ న్యూస్ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ గారు, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళన పై ముమ్మర హోరు : చదలవాడ





పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గత ప్రభుత్వ చేతకాని తనం,నిర్లక్ష్యం కారణంగా పట్టణం మొత్తం అధ్వాన్నంగా తయారైందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని బరంపేట బైపాస్ పైన కల్వర్ట్ పూడిక తీత, బైపాస్ పక్కన అక్రమ కట్టడాల తొలగింపు పనుల్ని వేగవంతం చేశారు. ఈ మేరకు పనుల్ని అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పరిశీలించారు.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాలనలో ప్రజా సమస్యలను గాలికి వదిలి జేబులు నింపుకోవడంపైనే ఎక్కువ శ్రద్ధ పెట్టారని మండి పడ్డారు. ప్రజలకు మేలుచేయాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి ప్రజల్ని రోడ్డున పడేశారని మండిపడ్డారు.వీలైనంత త్వరగా పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించే బాధ్యత మేం తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చినపుడేసంతృప్తి : ఎమ్మెల్యే చదలవాడ



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

పేదల ఆకలి తీర్చినపుడే రాజకీయ నాయకునిగా అసలైన సంతృప్తి కలుగుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలోని నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ భవనాలు నిర్మాణ పనుల్ని పరిశీలించారు.అదే సమయంలో పట్టణంలో ప్రారంభం కానున్న మిగిలిన అన్న క్యాంటీన్ల పనుల్ని పరిశీలించి,ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.గతంలో పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని,కేవలం రూ.15 కే మూడు పూటలా కడుపు నిండా అన్నం పెట్టామన్నారు.కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కక్ష పూరితంగా అన్న క్యాంటీన్లు రద్దు చేశారన్నారు.మరోవైపు అన్న క్యాంటీన్ భవనాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారని ఎద్దేవా చేశారు.పేదలకు అన్నం పెట్టడంపై కూడా కక్ష చూపించిన ఏకైక వ్యక్తిగా జగన్ రెడ్డి రికార్డులు క్రియేట్ చేశారన్నారు.కూలి కోసం పట్టణాలకు వచ్చిన పేదలకు కేవలం రూ.15కి కడుపు నింపడాన్ని కూడా కొందరు వైసీపీ నేతలు హేళన చేయడం వారి దుర్మార్గానికి నిదర్శనం అన్నారు.కూటమి ప్రభుత్వం పేదలకు ఎప్పుడూ అండగా నిలుస్తుందని అన్న క్యాంటీన్ల ప్రారంభంతో మరోసారి నిరూపించబోతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సంజీవ్ రావు,మోహన్ రావు,సాంబయ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



నరసరావుపేట పట్టణంలో నూతన చట్టాలు, ర్యాగింగ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఒకటో పట్టణ సీఐ కృష్ణారెడ్డి స్థానిక కృష్ణవేణి కాలేజీలో పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒకటో పట్టణ సీఐ కృష్ణారెడ్డి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మారిన ఐ.పి.సి, సి.పి.సి సెక్షన్ల పై పోలీస్ సిబ్బందికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని అన్నారు. నూతన క్రిమినల్ చట్టాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఒకటో పట్టణ ఎస్ఐలు, ఏఎస్ఐలు కానిస్టేబుళ్ళు, హోంగార్డులు, మహిళా పోలీసులు, సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలను కఠినంగా నియంత్రించండి!

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు లోక్‌సత్తా పార్టీ లేఖ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ : కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో ఫ్లెక్సీలను కఠినంగా నియంత్రించగా, "మన రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, అధినాయకుడి మెప్పుకోసం రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వేలకు వేలు ఖర్చు చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతోందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా లేఖలను అంశాలను విలేకర్లకు వివరిస్తూ ఫ్లెక్సీల వల్ల రోడ్లపై ప్రమాదాలు జరుగుతూ ఉండడమే కాకుండా పర్యావరణానికి కూడా తెలియని నష్టం కలుగుతుందని, నాయకులకు ఆ విషయం తెలిసినా కార్యకర్తలకు నిర్మొహమాటంగా చెప్పలేక పోతున్నారని, ఇది వృధా ఖర్చే కాకుండా పర్యావరణాన్ని పాడు చేస్తూ, రోడ్డు మీద నడిచే వారికి, వాహన చోదకులకు, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తుందన్నారు. ప్రపంచంలో జరిగే మొత్తం రోడ్డు ప్రమాదాలలో మనదేశంలో 10% జరుగుతున్నాయని వాటిలో అత్యధికంగా తెలుగు రాష్ట్రాల్లోనే నమోదవుతున్నాయని వివరించారు. ఒక్క చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో ప్రతి మాసంలో నలుగురు చొప్పున సంవత్సరానికి 40 మందికి పైగా చనిపోయారని, గత ఐదు సంవత్సరాలలో 200 మంది ప్రజలు పిట్టల్లా రాలిపోయారనే వాస్తవం గుర్తించాలని అన్నారు. కనుక పర్యావరణ మంత్రిగా, భవిష్యత్తు తరాలకు కావలసిన నిజమైన ప్రజా నాయకుడిగా, పర్యావరణ ప్రేమికులుగా ఉంటూ, మిమ్ములను ఆరాధ్య దైవంగా భావించే యువతకు ఆదర్శంగా నిలవాలని, అనేక మంది ప్రాణాలు బలి తీసుకోవడానికి కారణభూతమైన ఈ ఫ్లెక్సీ ఏర్పాట్ల సంస్కృతి రూపుమాపే విధంగా యువతకు సరైన పిలుపు ఇవ్వాలని ఆశిస్తూ, యుద్ధంలో కూడా ఇంత పెద్ద ఎత్తున మానవ సంపద నశించి పోవడం లేదు అనేది వాస్తవమని, మీరు బాధ్యతాయుతమైన పౌరుడిగా, శాసనసభ్యుడిగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తగువిధంగా స్పందించగలరని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, కృష్ణ ప్రసాద్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌తో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి తీవ్రమైన అన్యాయం జరిగిందని రైతు కార్మిక సంఘ నాయకులు ఆదివారం నిరసన తెలియజేశారు. విభజన చట్టంలో ప్రకారం రాష్ట్రానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి నేటి బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం యొక్క వాటా ఇవ్వకుండా ప్రపంచ బ్యాంకు దగ్గర అమరావతిని అభివృద్ధి చేయటం కోసం 15 వేల కోట్లు అప్పిస్తామని చెప్పటం కేంద్ర ప్రభుత్వ యొక్క వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆర్థిక వనరుల్ని ఇవ్వకుండా రాష్ట్రంలో ప్రధానమైనటువంటి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్, ఇంకా అనేక పరిశ్రమలకు పోలవరం నిర్వాసితులకి చెల్లించవలసిన బకాయిల గురించి ఒక్క హామీ కూడా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ యొక్క వైఖరిని ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, నాయుడు వైఎస్ఆర్సిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ యొక్క విధానాలపై ప్రశ్నించకుండా మనకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాన్ని రాబట్టటంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారిని ప్రశ్నించదానికి కూడా సాహసం చేయలేనటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు యొక్క పాత్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలుగు దేశం, వైఎస్ఆర్ పార్టీ, జనసేన అవకాశవాద రాజకీయాలకు పరాకా ష్టగా ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందని, భవిష్యత్తులో రైతు సంఘం కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు కలువు కొని ఉద్యమాల కొనసాగిస్తామని తెలియపరిచారు. అనంతరం శివయ్య స్తూపం సెంటర్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్కే ఫిరోజ్, ప్రసాద్, భాస్కర్, బుజ్జి, మాబు, రైతు సంఘం నాయకులు కామా వెంకటేశ్వర్లు,చిన్న కిష్టయ్య, అందుగులపాటి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి సుబ్బారావు, సిబ్బంది ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సింగర చెరువుకు జలకళ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సింగర చెరువు జలకలను సంతరించుకుందని డిఈ వెంకయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలైన సాగర్ జలాలతో చెరువును



నింపామన్నారు. మూడు కంపార్ట్మెంట్లుగా ఉన్న సింగర చెరువు 200 ఎకరాల విస్తీర్ణంలో నీరు చేరిందన్నారు.దీంతో పట్టణంలోని కొళాయిలకు గతంలో మాదిరిగానే రోజు మార్చి రోజు నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. చెరువులో ఇప్పుడు ఉన్న నీటి నిల్వ రానున్న మూడు నెలల పాటు సరిపోతాయని తెలియజేశారు.

## మిర్యాల గ్రామంలో పల్లె నిద్ర

**కారంపూడి, మేజర్ న్యూస్ :** గౌరవ పల్నాడు ఎస్పీ గారి ఆదేశాల మేరకు కారంపూడి మండలం లోని మిర్యాల గ్రామం నందు కారంపూడి ఎస్సై ఆధ్వర్యంలో పల్లేనిద్ర ప్రోగ్రాం



నిర్వహించారు. ముఖ్యంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వలన ముఖ్యంగా.. 1.గొడవల వల్ల జరుగు నష్టాలు 2.సైబర్ క్రైమ్3.చీటింగ్4. దొంగతనాలు 5. ఇతర నేరాలు గురించి పట్ల అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# కూటమి పాలనలో విద్యా వ్యవస్థకు నూతనోత్తేజం

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- భరతమాత ముద్దు బిడ్డల పేర్లతో నూతన పథకాలకు శ్రీకారం
- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కితాబు



ప్రజలకు ఏం కావాలో, రాష్ట్రాభివృద్ధికి ఏం చేయాలో కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జగన్ రెడ్డి పెట్టిన పేర్లను తొలగించి భరత మాత ముద్దు బిడ్డల పేర్లతో నూతన పథకాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.నాడు నేడు అంటూ జగన్ రెడ్డి పిల్లల చదువుల పై కూడా రాజకీయం చేశాడని ధ్వజమెత్తారు.పిల్లలు చదువుకునే పుస్తకాల పై కూడా జగన్ రెడ్డి లాంటి ఆర్థిక నేరస్తుడి ఫోటోలు ముద్రించడం అత్యంత దుర్మార్గం అన్నారు.అందుకే జగన్ రెడ్డి తీసుకున్న మూర్ఖపు నిర్ణయాలన్నింటినీ ప్రక్షాళన చేస్తున్నామన్నారు.దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అబ్దుల్ కలాం,ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ,సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులతో పథకాలు అందించబోతున్నట్లు తెలిపారు.జగన్ రెడ్డి ఫోటో, పేర్లు పెట్టడం ద్వారా పిల్లలకు ఏం సందేశం ఇవ్వదలిచారో వారికే తెలియాలని ఎద్దేవా చేశారు.ఈ మేరకు అమ్మఒడి పథకాన్ని 'తల్లికి వందనం'గా, విద్యాకానుకకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర'గా, గోరుముద్ద పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా, నాడు-నేడు పేరును 'మన బడి- మన భవిష్యత్తు'గా, స్వేచ్ఛ పథకాన్ని'బాలికా రక్ష పథకం'గా, ఆణిముత్యాల పేరును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు.దేశం కోసం పోరాడిన వారి పేర్లను గుర్తుచేసుకోవడం మన బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొనియాడారు.

## క్యాన్సర్ బాధిత బాలుడికి ఆర్థిక సాయం

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 11 సంవత్సరాల విద్యార్థి గౌస్ కు చిలకలూరిపేట కి చెందిన 'మునీరా' అనే మహిళ ద్వారా వచ్చిన 44,000 ఆర్థిక నగదు ని విద్యార్థి గౌస్ తల్లిదండ్రులకు ఆదివారం నరసరావుపేట లో వారి ఇంటి వెళ్లి అందజేయడం జరిగింది. సహాయం అందించిన దాతలకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం : ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**





గుంటూరు జిల్లా వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో ఆదివారం రాత్రి జిల్లా లో, స్థానిక పోలీస్ అధికారులు, స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, ఆర్ టి ఓ అధికారులతో పాటు, వాహనాలను తనిఖీలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా ను మాదకద్రవ్యాలు , గంజాయి రహిత జిల్లాగా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంకల్పంతో ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ పోలీసులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి 8.30 గంటల వరకు గుంటూరు వెస్ట్ నియోజకవర్గం పరిధిలో 10 ముఖ్య మైన ప్రాంతాల్లో సుమారు 150 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక నాఖా బంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నాఖా బంది కార్యక్రమం నిర్వహించే ప్రతి పాయింట్ వద్ద స్వయంగా పర్యటించారు. వాహనాలను తనిఖీలు నిర్వహించే అధికారులకి , సిబ్బందిని ఈ నాఖా బంది కార్యక్రమంలో యువత ర్యాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపే వారు, డ్రంకన్ డ్రైవ్ వాహనాలను ట్రిపుల్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా మైనర్లు వాహనాలను నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత అని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రంకన్ డ్రైవ్ వాహనాలను, సరియైన పత్రాలు లేని ఆటోలు, కార్లు,టూ వీలర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పక హెల్మెట్ ధరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లు వాహనాలను నడుప రాదని, అవిదంగా మైనర్లు వాహనాలను నడిపితే తలిదండ్రులదే బాధ్యత అని, రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.అక్రమ మద్యం,క్రయ విక్రయాలకు పాల్పడిన, గుంటూరు జిల్లాను మాదకద్రవ్యాల రహిత గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ పోలీసు స్టేషన్ల పరిధిలో, నల్లపాడు పరిధిలో విస్తృతంగా నాఖా బంది కార్యక్రమం నిర్వహించి వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా డ్రంకన్ డ్రైవ్, వాహనాలను తనిఖీలు నిర్వహించిన అధికారులు ప్రతి వాహనాన్ని క్షుణాంగా పరిశీలించి, అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి, నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలిక పై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఎఆర్ అదనపు ఎస్పీ హనుమంతు వెస్ట్ డి ఎస్ పి మహేష్ సౌత్ సబ్ డివిజన్ డి ఎస్ పి మహబూబ్ బాషా, ఎఆర్ డి ఎస్ పి శాంత కుమార్ స్పెషల్ బ్రాంచ్ సిఐలు ఆనంద్, వెంకట ప్రసాద్ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## చేతన ఫౌండేషన్, రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** స్థానిక గుంటూరు బృందావన్ గార్డెన్స్ లో ఉన్న కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో నడపబడుతున్న మహిళ హాస్టల్ నందు చేతన ఫౌండేషన్ రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం మరియు రోటరీ క్లబ్ గుంటూరు సెన్టిరియల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ పాదముల స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళ మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ రోటరీ క్లబ్ మరియు చేతన ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ బృహత్ కార్యక్రమం ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతుందని, కొత్త వెలుగులను పోతుందని కొనియాడారు . ప్రతి సంవత్సరం కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలను ఆదుకోవాలని గళ్ళా మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో పానకాల బాలసుబ్రమణ్యం, సీతారాం, సామినేని కోటేశ్వరరావు, కార్పొరేటర్ మానం పద్మశ్రీ, మలినేని పెరుమామిళ్ల సెక్రటరీ తొట్టెంపూడి కళ్యాణ్ చక్రవర్తి, కందిమల్ల స్వప్న, మద్దినేని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం



**తెనాలి మేజర్ న్యూస్:** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో., న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ యాజమాన్యం. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో. చిన్నారులలో ఆహారం ఎదుగుదలలో లోపాలు కారణంగా. వచ్చే గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య సేవలు ఉచిత మందులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 200 మంది చిన్నారులను వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అచ్యుత సాంబశివరావు మాట్లాడుతూ గత 19 సంవత్సరంలోగా ఇలా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని. తెలిపారు. న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ సిబ్బంది. డాక్టర్ కుప్ప రాధిక రాజశేఖర్, డాక్టర్ గారపాటి అఖిల్, డాక్టర్ కె పి యస్ శ్రీనివాసరావు, గార్ల సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి తిరుమలేశ్వర రావు, వి శివ సుధాకర్, ఎం హేమంత్ కుమార్, బి రామ్మోహన్రావు, జి రామకోటేశ్వరరావు., పి శ్రీనివాసరావు, ఎం పూర్ణ, పొట్టి శ్రీధర్. తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నమయ్య గృహ సంకీర్తన



**తెనాలి టౌన్ న్యూస్:** తెనాలి గంగానమ్మపేటలోని చుండూరు వారి వీధిలో గల మాదల సాయి వెంకట హనుమంతరావు నాగ అర్చన వాళ్ళ గృహంలో శ్రీ హరి నామ సంకీర్తన బృందం తెనాలి వారిచే ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ అన్నమయ్య గృహ సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ అన్నమయ్య సంకీర్తనలను ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరవలి వంశీకృష్ణ, అందే బాలచంద్రమౌళి ,రాజేశ్వరి, కొప్పురవు అనిత మాధవి, తూనుగుంట్ల దుర్గ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ అర్చక నూతన కమిటీ ఎన్నిక

**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం మండల బ్రాహ్మణ అర్చక సమాఖ్య మండల సమావేశం ఫిరంగిపురంలోని వేణుగోపాలస్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యుల ఎన్నిక జరిగినది. సమాఖ్య గౌరవ అధ్యక్షులుగా నారాయణ ప్రసాద్ ఆచార్యులు ఫిరంగిపురం, అధ్యక్షులు. దీవి వర ప్రసన్న మూర్తి గారు 113తాళ్ళూరు, ఉపాధ్యక్షులు . శ్రీ చింతలపాటి లక్ష్మీనారాయణ శర్మ తక్కెళ్ళపాడు, కోశాధికారి. శ్రీ రావూరి పూర్ణ చంద్ర శాస్త్రి నుదురుపాడు, కార్యదర్శి. శ్రీ వల్లూరి రాజేంద్ర శర్మ ఫిరంగిపురం, కమిటీ ఆగమ సలహాదారులు. చిలకపాటి భరద్వాజ చార్యులు సాతులూరు. శ్రీ గడియారం అయ్యన్న శాస్త్రి వేమవరం, సలహాదారుడు. నారాయణ హనుమంతచార్యులు పొనుగుపాడు,

**సమైక్య సభ్యులు** శ్రీ కంచర్ల సత్యనారాయణ చార్యులు యర్రగుంట్ల పాడు

శ్రీ ముల్పూరి వెంకట సత్య నరసింహారావు ఫిరంగిపురం

శ్రీ పిసపాటి శ్రీనివాస్ కండ్రిక, శ్రీ ఇంకోలుమల్లేశ్వర శర్మ తక్కెళ్ళపాడు

శ్రీ దేవులపల్లి విశ్వనాథ శాస్త్రి ఫిరంగిపురం

శ్రీ కంచిబొట్ల ప్రసన్నాంజనేయ శర్మ ఫిరంగిపురం

ఈ నూతన కమిటీ సభ్యులను అర్చకులు సన్మానించారు.

## ప్రజలు జగన్ పాలన మిస్సయ్యామని బాధపడుతున్నారు.. మందపాటి

**గుంటూరు, మేజర్ న్యూస్:** కూటమి పాలన చూసిన ప్రజలు కేవలం రెండు నెలల్లోనే వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఎంత మిస్సయ్యామో అని బాధపడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు అన్నారు. ఆదివారం గుంటూరు నగరంలో వైసీపీ ఈస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ప్రకటించిన టిడిపి నేడు ఎన్నికల హామీలను అమలు చేయడం సాధ్యం కాదని చేతులు ఎత్తేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కనపెట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరులను టీడీపీ టార్గెట్ చేసి హత్యలు, దాడులు చెయ్యటం బాధాకరమని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, చిన్నారులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావటం లేదని, మంత్రి నారా లోకేష్ రచించిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో దారుణాలు జరుగుతున్నా మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ వాటిపై కనీసం నోరు మెదపకుండా వుండడం దురదృష్టమన్నారు. వైకాపా లో ఎమ్మెల్సీ గా, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా నాడు పనిచేసి, ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించి నేడు జగన్ ని విమర్శించడం డొక్కా నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఇలాంటి చౌకబారు రాజకీయలను డొక్కా ఇప్పటి కైనా మానుకోవాలని మందపాటి సూచించారు. ఈ సమావేశంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** శాంతి సాధించడం ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గుంటూరులో జరిగిన కార్గిల్ విజయ రజతోత్సవ చిత్ర ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన వివిధ కళాశాలల విద్యార్థులతో మాట్లాడారు. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల చిత్ర ప్రదర్శన నిర్వహించింది. ముగింపు సమావేశంలో, అమరవీరులైన జవాన్లకు, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వారికి కేఎస్ లక్ష్మణరావు నివాళు లర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మొదటి, రెండు పంచ యుద్ధాలు మొదలుకుని నడుస్తున్న ఇజ్రాయెల్-పాలస్తీనా మరియు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాల వరకు మూలకారణానికి పరిష్కారం లేకుండా అపారమైన విధ్వంసం మానవ నష్టంజరుగుతున్నాయన్నారు . దేశాలు యుద్ధాల కంటే చర్చల ద్వారా సమయస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. "విద్యార్థులు సమకాలీన అంశాల పట్ల తమదైన దృక్కోణాలు ఏర్పరుచుకోవడానికి , విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి తగిన సమయం వెచ్చించాలని " అని లక్ష్మణరావు కోరారు.




## షుగరు వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం.



**తెనాలి మేజర్ న్యూస్:** డి 3 శారద సర్వీసెస్ సొసైటీ తెనాలి వారి ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి నివారణకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు డి3 శారద సర్వీసెస్ సొసైటీ బుర్రిపాలెం తెనాలి వారి ఆధ్వర్యంలో, ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే ఈ శిబిరాన్ని ఈ ఆదివారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని డాక్టర్ ఎస్ బిల్డింగ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు షుగర్ వ్యాధిగ్రస్తులకు సుమారు 200 మంది కి, ఉదయం 6:00 నుండి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో వచ్చిన రోగులకు నిర్వాహకులు. పరగడుపున షుగర్ పరీక్షలు బీపీ పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత అల్పాహారం అందించారు. అనంతరం వారికి. డాక్టర్ శారద గారు ఎన్సీడీఎస్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి వ్యాధి వచ్చాక బాధపడటం కంటే రాకముందే తగు జాగ్రత్తలు తీసుకొని ఆహార నియమాలు వ్యాయామం పాటిస్తే జీవితం చాలా ఆరోగ్యవం తంగా, సాగుతుందని., ముఖ్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొరకు ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం రోగులకు కావలసిన బిపి షుగర్ కాల్షియం విటమిన్ లకు సంబంధించిన మందులను నెలకు సరిపడా అందించడం జరిగిందని, డి 3 శారద సర్వీస్ సొసైటీ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు ప్రకటనలో తెలియజేశారు.

## ఆత్మవిశ్వాసాన్ని పెంచేదే యోగ

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** చిన్ననాటి నుంచి యోగ నేర్చుకోవటం ఈనాటి పరిస్థితులకు ఎంతో అవసరమని, యోగ మనిషిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసిర్ అన్నారు. ఆదివారం గుంటూరు అరెండల్ పేట లోని కెనడి స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి యోగ పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది అని, ఆయుస్సుని పెంచుతుంది అని, శారీరక రుగ్మతల నుంచి కాపాడుతుంది అని అన్నారు . తదుపరి విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెనడి స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్, రిటైర్డ్ డి ఎస్ డి ఓ వెంకటేశ్వరరావు, జుజ్జూరు శ్రీనివాసరావు, యోగ వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల వ్యాధిపై అవగాహన



**తెనాలి టౌన్ న్యూస్:** ఇటీవల ప్రపంచాన్ని గడగడలా డించిన కరోనా మహమ్మారి సోకిన వారిలో వచ్చే ఊపిరి తిత్తుల వ్యాధులపై అవగా హన పెంచుకోవాలని ,ఊపిరితిత్తులు శ్వాసకోశ వ్యాధుల నిపుణులు ,కే. మిధునేశ్వర్ రెడ్డి, తెలిపారు. స్థానిక నందులపేటలోని కవిరాజా పార్కులో, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ భవనంలో ,జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ముక్కు ద్వారా ఆక్సిజన్ తీసుకొని, ఊపిరితిత్తుల ద్వారా ఫిల్టర్ కాబడి, కార్బన్డయాక్సైడ్ వదిలేసే శ్వాసక్రియకు, ఉపయోగపడతాయని అన్నారు. నిమోనియా టీబీ ఆస్తమా సాధారణంగా బ్యాక్టీరియా స్వభావం కలిగిన ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే ఊపిరితిత్తులు వాపు తదితర వ్యాధులతో జరిగే నష్టం అని సభ్యులకు వీడియో ద్వారా తెరపై ప్రదర్శించారు. అలాగే వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మందులు సభ్యులకు వివరించారు. అనంతరం డాక్టర్ పావని ప్రియాంక మాట్లాడుతూ ,శరీరంలో వచ్చే వివిధ నొప్పులకు సంబంధించి ,నివారణ గురించి వివరించారు. తొలుత ఊపిరితిత్తుల సామర్థ్యం సంబంధించి ఉచిత పరీక్షలు నిర్వహించి కావలసిన మందులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సభ్యులకు వివరించారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మొవ్వ సత్యనారాయణ సెక్రటరీ పూర్ణచంద్రరావు, సభ్యులు చలమయ్య ,శివశంకరరావు , తదితరులు పాల్గొన్నారు.